# చైతన్య గళం
తెలుగు దిన పత్రిక




సంచిక :184 సంపుటి : 1 హైదరాబాద్ , రంగారెడ్డి, నాగర్ కర్నూల్ , మహబూబ్‌నగర్ బుధవారం 07-8 -2024 వెల : .రూ. 5.00



## రేషన్ బియ్యం అక్రమాలకు చెక్

### ఆదార్ అనుసంధానంతో ప్రయోజనం

06,ఆగష్టు (చైతన్యగళం హైదరాబాద్,
రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా ఏర్పాట్లను ప్రభుత్వం రూపొందించింది. సబ్సిడీ బియ్యం పక్కదారి పట్టకుండా ఆధార్ అనుసంధానంతో పాటు సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ విధానం అములు

-మిగతా 2 లో




## బంగ్లాదేశ్ పరిస్థితులపై కన్నేసి ఉంచాం

- ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాం
- మానవతా దృక్పథంతో హసీనాకు ఆశ్రయం
- అఖిలపక్షంలో జయశంకర్ వెల్లడి

06,ఆగష్టు (చైతన్యగళం –న్యూఢిల్లీ,
బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిర పరిస్థితులను కేంద్రం నిశితంగా గమనిస్తోంది. ఈ క్రమంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. అక్కడి పరిణామాల గురించి విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్(÷ూ ఏజీతిబరజీనీజీస)..పార్టీల నేతలకు వివరించారు. భారతీయుల్ని తరలించేంత ప్రమాదకరంగా అక్కడి పరిస్థితులు లేవని వెల్లడించారు. 'భారతీయలను తరలించేంతగా బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ప్రమాదకరంగా లేవు. కానీ అక్కడి పరిస్థితుల్ని అత్యంత అప్రమత్తతతో గమనిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో 12–13 వేల మంది భారతీయులున్నారు. పొరుగుదేశంలో ఉన్న మన ప్రజల భద్రత విషయమై అక్కడి ఆర్మీతో టచ్‌లో ఉన్నాం' అని మంత్రి వెల్లడించారు. అలాగే ఆ దేశ మాజీ

-మిగతా 2 లో

-మిగత



## మరోమారు అస్వస్థతకు గురైన అద్వానీ

### ఆస్పత్రికి తరలించి చికిత్స

న్యూఢిల్లీ,
భాజపా సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే ఆడ్వాణీ మరోమారు అనారోగ్యానికి గురయ్యారు. మంగళవారం ఆయనను దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్చినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. 96 ఏళ్ల ఆడ్వాణీ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. జూన్ చివర్లో కూడా ఆయన అస్వస్థతకు గురవడంతో

## అమెరికాలో బిజీగా సీఎం రేవంత్

- పలు కంపెనీలతో చర్చలు..ఒప్పందాలు
- తెలంగానలో ఆర్సీసియం కంపెనీ కార్యకలాపాలు
- ప్రతినిధులతో అధికారుల ఒప్పందం

06,ఆగష్టు (చైతన్యగళం –హైదరాబాద్,
టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో

-మిగతా 2 లో





## దాడులు ఆపి పాలనపై దృష్టి పెట్టండి

- రాష్ట్రంలో గవర్నర్ పాలన కోరుతాం
- అవసరమైతే సుప్రీంలో పిటిషన్ వేస్తా
- విజయవాడలో బాధితులకు జగన్ పరామర్శ

06,ఆగష్టు (చైతన్యగళం –అమరావతి,
ఆంధ్రప్రదేశ్‌లో దాడులు ప్రోత్సహించడం ఆపి గవర్నెన్స్ మీద ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించాలని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఎందుకు విధించకూడదని ప్రశ్నించారు.గవర్నర్ జోక్యం చేసుకొని దాడులను అరికట్టాలని కోరారు."రాష్ట్రంలో వ్యవసాయం దుర్భర స్థితిలో ఉంది. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేదు. రైతులు,బడులకు పొయే పిల్లలని మోసం చేశాడు.ఫీజు



## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్, తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం,

-మిగతా 2 లో

## రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు



- ఆగస్ట్ 15 కల్లా రెండు లక్షల రుణం మాఫీ
- బిఆర్ఎస్ రాజకీయ విమర్శలను పట్టించుకోం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

06,ఆగష్టు (చైతన్యగళం –హైదరాబాద్,
గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్

-మిగతా 2 లో



## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

### డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకున్న కవిత

న్యూఢిల్లీ,
దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితఉపసంహరించుకున్నారు. సోమవారం రౌస్ అవెన్యూ కోర్టులో కవిత డిఫాల్ట్ బెయిల్ కేసు విచారణ వాయిదా పడింది. కవిత తరపు న్యాయవాదులు విచారణకు హాజరు

-మిగతా 2 లో



## తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల

### ఆందోళన కలిగిస్తోందంటూ కెటిఆర్ పోస్ట్

–హైదరాబాద్, తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల ఆందోళన కలిగిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఆరేడేళ్లలో తెలంగాణలో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందని ఆయన గుర్తు చేశారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో, ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ గొప్పగా సాగిందని, కానీ ప్రస్తుత పరిణామాలు ఆందోళనకంగా

-మిగతా 2 లో

## రేషన్ బియ్యం అక్రమాలకు చెక్

(మొదటి తరువాయి)

చేస్తున్నారు. కొందరు అధికారులు, రేషన్‌డీలర్లు పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రభుత్వ సర్వేల్లో తేలింది. మొత్తం సరుకులను డీలర్లు మిగులు చూపకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వాస్తవానికి ప్రతి రెవెన్యూ అధికారులు రేషన్ దుఖానాలను సందర్శించి మిగిలిన సరుకులు నిలువ ఉన్నాయో లేదో వాటిని పరిశీలించి మిగిలిన సరుకులు వచ్చే నెలకు కేటాయింపు చేయాల్సి ఉంటుంది. కానీ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో సబ్సిడీ బియ్యం పక్కదారి పడుతోంది. రూపాయి కిలో బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి కోట్లాది నిధులను ఖర్చు చేస్తోంది. జిల్లాలో రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానంతో పాటు స్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలను, ఆధార్ అనుసంధానం విధానాన్ని అమలు చేస్తే 30 శాతం వరకు రేషన్ సరుకులు ఆదా అయ్యే అవకాశముంటుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడంతో రేషన్‌కార్డులు గల లబ్ధిదారులకు ఎవరో ఒక్కరు వచ్చి వేలుముద్రలువేసి సరుకులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గడువులోపు ఎంతమంది వినియోగదారులు దుకాణాలకు వచ్చి సరుకులను తీసుకొని వెళ్లారో రికార్డవుతుంది.

## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

## మరోమారు అస్వస్థతకు గురైన అద్వానీ

(మొదటి తరువాయి)

ఎయిమ్స్‌లో చేర్చారు. యూరాలజీ వైద్యులు ఆయనకు చికిత్స అందించారు. ఆ తర్వాత జులై మొదటివారంలో మరోసారి అనారోగ్యానికి గురవడంతో అపోలో ఆసుపత్రిలో రెండు రోజుల పాటు చికిత్స తీసుకున్నారు. నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీలో జన్మించిన ఆడ్వాణీ సుదీర్ఘకాలం పాటు భాజపాలో పనిచేసి రాజకీయ కురువృద్ధుడిగా పేరుగాంచారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌరపురస్కారం 'భారతరత్న'తో సత్కరించిన సంగతి తెలిసిందే.

## చిన్న పత్రికల అక్రిడిటేషన్ కార్డులపై హైకోర్టు కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)

కూడిన ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది.పిటిష నర్ తరపున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల వల్ల చిన్నపత్రిక ల్లో పనిచేసే జిల్లా, నియోజ కవర్గ స్థాయి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రయోజనాలు లభించడం లేదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం చిన్న పత్రికలను విభజించ డానికి ప్రభుత్వం సహేతుక కారణాలను పేర్కొనలేదని, ఆ నిబంధనలు చెల్లవని స్పష్టం చేసింది. ౦ండు నెలల్లో చిన్న పత్రికల జిల్లా, నియోజకవర్గ విలేక రులకు ప్రయోజనం కలిగించేలా మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించింది.

## దాడులు ఆపి పాలనపై దృష్టి పెట్టండి

(మొదటి తరువాయి)

రీయింబర్స్ మెంట్ తీసుకుంటున్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్రంలో ఫీజులు కట్టలేని పరిస్థితిని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం" అని జగన్ తెలిపారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది. ఏంజరుగుతుందో కూడా తెలియని పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రౌడీయిజం పెరిగి పోయింది. దాడులు జరుగుతున్నాయి. రాష్ట్రం, దేశం దృష్టికి దాడుల అంశాన్ని తీసుకువెళ్తాను. ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టు తలుపు తడతా. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అన్ని పక్షాల దృష్టికి తీసుకువెళ్తా" అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.కేవలం ఆధిపత్యం చాటడం కోసం ఒక పథకం ప్రకారం నవాబ్‌పేట్ దాడి ఘటన జరిగిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దాడిలో గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలిద్దరినీ మంగళవారం సాయంత్రం విజయవాడ ఆస్పత్రిలో జగన్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "నవాబ్‌పేటలో ప్లన్ ప్రకారమే కర్రలతో కొట్టారు. సుమారు 20 మంది కలిసి దాడి చేశారు. ఇలాంటి ఘటనలతో చంద్రబాబు ఏం సాధిస్తారు?. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిమ్మల్ని ఆదుకుంటూ వచ్చాడు. కానీ, ఇప్పుడు రాషష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పింది.

# అమెరికాలో బిజీగా సిఎం రేవంత్

(మొదటి తరువాయి)

కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్? బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ౧÷నాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో



ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్టాటజ్రీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.

హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది.

# బంగ్లాదేశ్ పరిస్థితులపై కన్నేసి ఉంచాం

(మొదటి తరువాయి)

ప్రధాని షేక్ హసీనాతో భారత ప్రభుత్వం మాట్లాడిందన్నారు. మానవత్వ చర్యలో భాగంగానే ఆమెకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చామని చెప్పారు. భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవడానికి ఆమెకు కొంత సమయం కావాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. షేక్ హసీనాను గద్దె దింపడం వెనక విదేశీ కుట్ర ఏమైనా ఉందా..? అని ప్రశ్నించారు. దీనిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదులిచ్చారు. 'అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనలకు మద్దతుగా తన ప్రొ÷ల్ పిక్‌ను మార్చుకున్నారు' అని సమాధానం ఇవ్వడం గమనార్హం. ఇదిలాఉంటే.. హసీనా తన పదవికి రాజీనామా చేసి, దేశం వదిలివెళ్లిపోవడం వెనక అమెరికా హస్తం ఉందనే అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈమేరకు ఆమె కొన్ని నెలల క్రితం నర్మగర్భంగా సంకేతాలిచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఆమె ప్రభుత్వానికి అమెరికాతో సత్సంబంధాలు లేకపోవడాన్ని దీనికి ప్రధాన కారణమనే భావిస్తున్నారు.



# రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు

(మొదటి తరువాయి)

ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ది పొందలేరని వ్యాఖ్యానించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పాస్‌బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నాం. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పొరపాట్లు సరిచేసి అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం. ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోందని తుమ్మల వెల్లడించారు. రుణమాఫీ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. ఆగస్టు 14న లక్షన్నర నుంచి 2



లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. 2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇంత వరకు ఏ రాష్ట్రం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులు అధికారులకు ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. రుణమాఫీ కానీ రైతులు వివరాలు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీలో టెక్నికల్ ఇష్యూ ఉంటే క్లియర్ చేస్తామని చెప్పారు.కేంద్రప్రభుత్వం కూడా రైతుల్నిపట్టించుకోలేదన్నారు తుమ్మల. రైతు చట్టాలతో కేంద్రం ఇబ్బంది పెట్టిందన్నారు. కేంద్ర బ్జడెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. రైతుల పేరు మీద బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు తుమ్మల. రుణమాఫీపై కూడా కొందరు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని వ్యవస్థలను బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందన్నారు. 2022లో ఎన్నికల ముందు భూములు అమ్మి రుణమాఫీ చేశారని చెప్పారు. గత సర్కార్ రుణమాఫీ పేరుతో రైతుల్ని ముంచిందన్నారు తుమ్మల. రైతు బీమా స్కీంను కంటిన్యూ చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పనికి మాలిన రాజకీయాలు బంద్ చేసుకోవాలని సూచించారు తుమ్మల.

## తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల

(మొదటి తరువాయి)

మారుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. తాజాగా రిలీజైన ఐటీ ట్రెండ్స్‌ను ప్రస్తావిస్తూ.. బీఆర్ఎస్ నేత కేటీఆర్.. తన పోస్టులో ఓ గ్రాఫ్‌ను కూడా ప్రజెంట్ చేశారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు తగ్గడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. మరీ ఆందోళనకరమైన విషయం ఏంటంటే.. కొత్త ఐటీ ఉద్యోగాల కల్పన పడిపోయిందని, 2022-23 సంవత్సరంతో పోలిస్తే ఆ ఉద్యోగాల నియామకాలు మూడో వంతు పడిపోయినట్లు ఆయన వెల్లడించారు.

ఐటీ ఎగుమతుల్లో జరిగిన తరుగుదలపై కేటీఆర్ తన ట్వీట్‌లో కొన్ని గణాంకాలను ప్రచురించారు. 2022-23 సంవత్సరంలో తెలంగాణలో 57,706 కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయని, కానీ 2023-24లో కేవలం 26,948 కోట్ల ఎగుమతులు మాత్రమే జరిగినట్లు కేటీఆర్ తెలిపారు. ఇక ఐటీ ఎంఎ÷-లాయిమ్మెంట్ గ్రోత్ గణాంకాలను కూడా ప్రజెంట్ చేశారు. 2022-23 కాలంలో 1,27,594 కొత్త ఉద్యోగాలను తెలంగాణలో సృష్టించారని, కానీ 2023-24 కాలంలో కేవలం 40,285 కొత్త ఉద్యోగాలను మాత్రమే కల్పించినట్లు ఆయన ఆరోపించారు. హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ రంగం కీలకమైందని, బీఆర్ఎస్ పాలన సమయంలో ఐటీ రంగం అసాధారణ ప్రగతిని చవిచూసిందన్నారు. గత తెలంగాణ సర్కారు ఎన్నో ప్రగతిశీల పథకాలను అమలు చేసిందని, టీఎస్ఐపాస్ లాంటి పథకాలతో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ రంగాారన్ని విస్మరిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. ఐటీతో పాటు ఐటీఈఎస్ రంగాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ సర్కారును కోరారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

(మొదటి తరువాయి)

కాకపోవడంతో జడ్జి కావేరి బవేజా అసహనం వ్యక్తం చేశారు. వాదనలకు రాకపోతే పిటిషన్ ఉపసంహరించుకోవాలని జడ్జి కావేరి బవేజా పేర్కొన్నారు. రేపటికి కేసును వాయిదా వేస్తూ కోర్టు తుది విచారణ జరుపుతామని తెలిపింది. బుధవారం విచారణ జరగనున్న నేపథ్యంలోకేసును కవిత న్యాయవాదులు ఉపసంహరించుకున్నారు. సీబీఐ చార్జ్‌షీట్ లో తప్పులు ఉన్నాయని కవిత డిఫాల్ట్ బెయిల్‌కు అర్హురాలని జూలై 6న కవిత న్యాయవాదులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేశారు. చార్జ్ షీట్లో తప్పులేవి లేవని సీబీఐ తెలిపింది. ఇప్పటికే సీబీఐ చార్జ్ షీట్‌ను జూలై 22న కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆగస్టు 9న చార్జ్ షీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కనెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఇవాళైనా విచారణకు వస్తుందనుకుంటే.. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. కవితను మార్చి- 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్- 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కూడా కవిత బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఈడీ, సీబీఐ పెట్టిన రెండు కేసుల్లోనూ సాధారణ బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌ను గతంలోనే ట్రయల్ కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టులో కవిత సవాల్ చేశారు. అయితే ఆమెకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది.

# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**-కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కడ్తాల్ ఆగస్టు 6 (చైతన్య గళం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ మండల కేంద్రంలోని వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో అధికారులు, నాయకులు మరియు ముఖ్యంగా ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు పెంచడం వలన భవిష్యత్తులో సహజంగా పకృతికి మరియు మన జీవనవానికి స్వచ్ఛమైన ఆక్సిజన్ పొందవచ్చన్నారు. అలాగే ఒక మొక్కల వలన భవిష్యత్తులో పెరిగి మనందరికీ కాలుష్యం తగ్గడానికి మరియు వర్షాలు పడడానికి దోహదపడతాయని అన్నారు. అన్ని రకాల మొక్కలైనా సరే ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, ప్రతి ఒక్కరు అవకాశం ఉన్న ఖాళీ స్థలాలలో స్థలాలలో మొక్కలు నాటి పెంచాలని కోరారు. అలాగే పారిశుద్ధం పరిశుభ్రతతో గ్రామాలు ఉన్నప్పుడే ఆ గ్రామాలలో ఉన్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధం వలన ఎలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటిని మరియు రోడ్లను అన్ని కాలనీలను పరిశుభ్రంగా ఉంచుతే భవిష్యత్తులో ఎలాంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవిస్తామని అన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు వంటి అంశాలను వివరిస్తూ ప్లాస్టిక్ వాడకుండా పేపర్స్ ను అలవాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ నిర్వహణ కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా తీర్చిదిద్దుతుందనీ అన్నారు. మరొకసారి ఈ యొక్క స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో అధికారులతో పాటు నాయకులు మరియు ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల పార్టీ అధ్యక్షులు బీచ్యా నాయక్, మాజీ ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, సింగిల్ ఏంటో డైరెక్టర్ వెంకటేష్, ఎమ్మార్వో ముంతాజ్ బేగం, ఎంపీడీవో సుజాత, స్పెషల్ ఆఫీసర్ రామేశ్వరి, సిఐ శివప్రసాద్ మరియు నాయకులు భాస్కర్ రెడ్డి, జాంగిర్ అలీ, వేణు పంతులు, మలే మల్లేష్, బాలరాజ్, శంకర్, యాదగిరి రెడ్డి, కృష్ణ, శేఖర్, నరేందర్, హిరాసింగ్, క్యామ రాజేష్, భానుకిరణ్, ఇమ్రాన్ బాబా, తులసి రామ్, శ్రీను, ప్రభుత్వ అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు



**కడ్తల్ ఆగస్టు 6 (చైతన్య గళం):** తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరళాదేవి పేర్కొన్నారు .కడ్తల్ మండలం పలేచెల్క తండాలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రం లో , తల్లి పాల వారోత్సవాల గురించి అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి తల్లి కాన్పు అయినా గంటలోపు ముర్రు పాలు తన బిడ్డకు తాగించాలని తెలిపారు. దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎలాంటి అంటూ వ్యాధులు రాకుండా తోడ్పడుతాయన్నారు. ఆరు నెలల తర్వాత రెండేళ్ల వరకు తల్లిపాలు తోపాటు అనుబంధ ఆహారం ఇవ్వడం వల్ల తల్లి బిడ్డల ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని చెప్పారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ, పలేచెల్క తండా గ్రామ పంచాయితీ కార్యదర్శి రమాదేవి, తల్లులు తదితరులు పాల్గొన్నారు

# భారాస ఆధ్వర్యంలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**వనపర్తి ఆగస్టు 6 (చైతన్య గళం):** పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ పార్కు వద్ద వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్,జే.ఏ.సిమాజీ చైర్మన్ వేణు గోపాల్ మాట్లాడుతూ జయశంకర్ సార్ విద్యార్థిగా నాటి ముల్కీ ఉద్యమంలో నాయకునిగా 1969 మలిదశ ఉద్యమ నాయకునిగా తదనంతరం తెలంగాణ ఉద్యమ నిప్పురవ్వను మూడు దశాబ్దాల పాటు తెలంగాణ అభిలాషను సజీవంగా ఉంచిన తెలంగాణా కర్మయోగి, నిస్వార్థ,నిరాడంబర,విశ్వమానవ తేజోమూర్తి కె.సి.ఆర్ ప్రారంభించిన మలిదశ తెలంగాణ ఉద్యమానికి దశాబ్దంపైగా సైద్ధాంతికంగా ఊపిరులు ఊదిన తెలంగాణ జ్ఞానశిఖరం ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు.నివాళులు అర్పించిన వారిలో నందిమల్ల.అశోక్ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి, మాణిక్యం, లక్ష్మికాంత రెడ్డి,గులాం ఖాదర్ ఖాన్, ఉంగ్లమ్. తిరుమల్,గంధం.పరంజ్యోతి,స్టార్ రహీమ్, నీలస్వామి, జానం పేట.శ్రీను,సూర్యవంశపు.గిరి,చిట్యాల. రాము, జోహేబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి , రాంచందర్, లోకాజి రావు,తోట. శ్రీను,రాం లక్ష్మన్, తదితరులు ఉన్నారు.

# 500 కోట్ల రూపాయలతో వనపర్తి నియోజకవర్గం లో విద్యాభివృద్ధి

**-హరిజనవాడ పాఠశాలను దత్తత తీసుకున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్యే ఎంఎల్ఏ తూడి మేఘారెడ్డి**

**-విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**వనపర్తి ఆగస్టు 6 (చైతన్య గళం):** వనపర్తి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాదాపు 500 కోట్ల రూపాయలను కేటాయించినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని హరిజనవాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గంలో పెబ్బేరు, ఖిల్లా ఘనపురం, మామిడిమాడ, పాఠశాలలతో పాటు హరిజనవాడ పాఠశాలను సైతం దత్తతకు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.ఈ పాఠశాలలను ఆరు నెలల్లో పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్య నిభ్యసించిన వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం దాదాపు 500 కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి పరచనున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను పూర్తిగా పటిష్టప రిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంగన్వాడి కేంద్రాలలో 3వ తరగతి వరకు విద్యనభ్యసించిన అనంతరం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో డిగ్రీ వరకు చదువుకునేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో విద్య వైద్యం నీటిపారుదలపై ప్రత్యేక దృష్టి సారించమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక కౌన్సిలర్లు పాఠశాలల ఉపాధ్యాయులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రము తనిఖీ చేసిన జిల్లా సమన్వయకర్త



**వనపర్తి ఆగస్టు 6 (చైతన్య గళం):** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం లో గల భవిత వనరుల కేంద్రంను జిల్లా సమన్వయకర్త యుగంధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి వివరాలను నమోదు చేయాలని, ఫిజియోథెరపీ , స్పీచ్ థెరపీ క్యాంపుకు హాజరైన విద్యార్థుల వివరాలు, భవిత పిల్లల ఎన్రోల్మెంట్ పెంచాలని, ఇంటివద్ద విద్య కార్యక్రమాన్ని కొనసాగించాలని అన్నారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందించాలని ప్రతి భవిత కేంద్రంలో పిల్లల యొక్క ప్రొఫైల్, ఐ ఈ పి లను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అనంతరం భవిత కేంద్రంలో గల పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వహైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వివేకనంద, ఐఇఆర్పి ఖాజా ఖలీల్ ,ఉపాధ్యాయులు అపర్ణ ,వసుమతి,శివ పాల్గొన్నారు..

# స్వచ్ఛదనం-పచ్చదనంఅధిక ప్రాధాన్యం



**హయత్ నగర్ ఆగస్టు 6 (చైతన్య గళం):** పెద్దఅంబర్ పేట మున్సిపాలిటీ పసుమాముల గ్రామంలో స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమం .పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.. వీధులన్నీ శుభ్రతతో ఉంచాలి అనిమున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి అన్నారు ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. కాంగ్రేస్ పార్టీ యువనేత మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దఅంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని పసుమాముల గ్రామంలో మొక్కలు నాటి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలు వార్డులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు రాకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు అవ్వాలని పిలుపు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు.. మున్సిపల్ కమీషనర్ రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి..మున్సిపల్ కాంగ్రేస్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి తో పాటు మున్సిపల్ కౌన్సిలర్స్..కో ఆప్షన్ సభ్యులు మాజీ కౌన్సిలర్స్.. కాంగ్రేస్ పార్టీ నాయకులు.. గ్రామ పెద్దలు..మహిళలు..తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**-డిసిసి అధికార ప్రతినిధి - గూడూరు శ్రీనివాస్ రెడ్డి**



**అమనగల్ ఆగస్టు 6 (చైతన్య గళం):** కడ్తాల్ పట్టణ కేంద్రంలోని బోసు జంగమ్మ మృతి చెందిన సమాచారం తెలుసుకున్న Dcc అధికార ప్రతీనీధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి జంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యానిస్తూ ఏళ్ల వేలాల మీకు నేను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు . ఈసందర్భంగా వారికి ఆర్థిక సహాయంలో భాగంగా 5,000/-( అయిదు వేల రూపాయలు) అందచేసిన డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో భీక్య నాయక్ మజీ వార్డు సభ్యులు మల్లయ్య మంకీ శ్రీను బోసు రవీ తుప్పరి మహేష్ శ్రీను మరియు కుల పెద్దలు పాల్గొన్నారు

# జమ్ములమ్మ గుడికి దారి ఇవ్వాలని దీక్ష

**-దీక్షలో పాల్గొన్న వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము**



**వనపర్తి ఆగస్టు 6 (చైతన్య గళం):** వనపర్తి పట్టణంలోని 23వ వార్డులో ఉన్న జములమ్మ గుడికి దారి ఇవ్వాలని మెకానిక్ శ్రీను ఆధ్వర్యములో మంగళవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు అఖిలపక్షం తరపున పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు. జమ్ములమ్మ గుడికి ప్రతి మంగళవారం మరియు శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వారి సౌకర్యార్థం రోడ్డును కల్పించే వరకు దీక్ష విరమించేది లేదని కాలనీవాసులు తెలిపారు.

**ఎమ్మెల్యే హామీతో దీక్ష విరమణ**

వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి హామీ మేరకు జములమ్మ గుడికి దారి ఏర్పాటు కొరకు చేస్తున్న దీక్ష విరమించారు. నిరహార దీక్ష పై ఎమ్మెల్యే ఫోన్ లో స్పందించి..నెల రోజులలో గుడి కి రోడ్డు ఎర్పాటు చేస్తామని హామి ఇవ్వడం తో మున్సిపల్ ఛైర్మెన్ పుట్ట పాకల మహేష్ మరియు కౌన్సిలర్ లు దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో దీక్షకు మద్దతుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రమౌళి కాలని వాసులు ఎంట్ల శ్రీను,వెంకటి, సింగోటం, బాలస్వామి, శ్రీను, దశరథం, శ్రీధర్ గౌడ్, జానకి రామ్, కృష్ణయ, సుగురు రాము,మామిళ్ళపల్లి రాయన్న సాగర్, నవీన్ చారి, విజయ్ కుమార్, పెద్దపులి కిరణ్, అరవింద్ ఇతర నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్కైవాక్ లిఫ్టులో చిక్కుకున్న ముగ్గురు విద్యార్థులు




**హైదరాబాద్ ఆగస్టు 6 (చైతన్య గళం):** ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ఉన్న స్కైవాక్‌లోని ఓ లిఫ్ట్ సాంకేతిక కారణాలతో మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో అందులో ముగ్గురు విద్యార్థులు చిక్కుకుపోయారు. చాలా సమయం వరకు అది తెరుచుకోకపోవడంతో వారు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకుని లిఫ్ట్‌ను తెరిచి విద్యార్థులను కాపాడారు. లిఫ్ట్‌లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసినా స్పందన కరవైందని విద్యార్థులు తెలిపారు. గతంలో పలు మార్లు ఇలాంటి సంఘటనలు జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని చెబుతున్నారు.

## తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్ సార్ ది ప్రత్యేక స్థానం

**-ఉప్పల శ్రీనివాస్ గుప్త**



**ఎల్బీనగర్ ఆగస్టు 6 (చైతన్య గళం):** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఎల్బీనగర్ లో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, IVFజాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు IVF రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన మహనీయులని చెప్పారు. ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని శ్రీనివాస్ గుప్త పిలుపునిచ్చారు .

## అమరులను యాది చేసుకుందాం హామీలను అమలు కు ఉద్యమిద్దాం




**కద్తాల్ ఆగస్టు 6 (చైతన్య గళం):** అమరులయాదిలో గీతన్నల చైతన్యయాత్ర రంగారెడ్డి జిల్లా కద్తాల్ మండలం ముద్వేన్ గ్రామంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సుధాకర్ గౌడ్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈ రోజు నుండి 18 వ తారీకు సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతి సంవత్సరం లాగానే అన్ని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గీతా కార్మికులు శ్రేయోభిలాషులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం గౌరవ అధ్యక్షుల యాదయ్య మాట్లాడుతూ హర్రాజు మామలాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం నౌకరినామా లాంటి చట్టాలను రద్దు చేయించడం ఎక్స్గ్రేషియో, చెట్ల పెంపకానికి భూమి పెన్షన్ తదితర హక్కులు సాధించుకున్న చరిత్ర కల్లుగీత కార్మిక సంఘానిది దానికి నాయకత్వం వహించిన బొమ్మ గాని ధర్మాభిక్షం, S.r దాట్ల, తొట్ల మల్సూరు, బైరు మల్లయ్య , దేశిన చిన్న మల్లయ్య , బోయపల్లి ముత్తయ్య, ఓరుగంటి జంగయ్య,లాంటి ఎందరో అమరవీరులు ఉన్నారు వారిని స్మరించుకుంటూ నేటి తరానికి వారి త్యాగాలను తెలుపుతూ మరియు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ అధ్యక్షులు పట్నం నరసింహ, కద్తాల్ మండలం గౌడ సంఘం నాయకులు, కృష్ణయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో గద్దర్ ప్రథమ వర్ధంతి




**వెల్దండ ఆగస్టు 6 (చైతన్య గళం):** వెల్దండ మండల కేంద్రంలో నీ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాగళం, ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు అభిమానులు అందరూ పాల్గొనడం జరిగింది

## తెలంగాణ మలిదశ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళి



**ఆమనగల్లు ఆగస్టు 6 (చైతన్య గళం):** ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటి హెల్త్ సెంటర్ ఆవరణలో మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమ సిద్ధాంతకర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. డెంటల్ వైద్యాధికారిజయశ్రీ. వైద్యులు మంజులాదేవి. HEO తిరుపతి రెడ్డి. నర్సింగ్ ఆఫీసర్ సునీతలి. హాజరై ఆసుపత్రి వైద్య సిబ్బందితో కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ దిశ నిర్ధేశాన్ని వివరించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో. ఫార్మసిస్ట్ ప్రియదర్శిని. నర్సింగ్ ఆఫీసర్. సంపూర్ణ. మధు. దేవేందర్. యాదమ్మ. కళమ్మ. ఎక్సరే అసిస్టెంట్ హనుమంతు. వైద్య సిబ్బంది. శీను. సురేష్. మంగ. దస్లి. శారద. శాంతి తదితరులు పాల్గొన్నారు.

## మర్చిపోదు నిన్ను తెలంగాణ సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి



**వనపర్తి ఆగస్టు 6 (చైతన్య గళం):** తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన దివంగత నేత, ప్రముఖ విప్లవకారుడు గద్దర్ను తెలంగాణ ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేరని, వనపర్తి జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షుడు గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయన పూర్తి పేరు గుమ్మడి విట్టల్ రావు కాని తాను మొట్టమొదటిగా నిర్మించిన ఆల్బం పేరు గద్దర్ కావడం చేత ఆయన పేరు అలా పిలవబడిందని, అయన బడుగు బలహీన వర్గాలకు మరియు పేదల పక్షపాతి అని కొనియాడారు. సమసమాజ నిర్మాణాన్ని కోరుకున్న వ్యక్తిని,తన గానం ద్వారా తెలుగు రాష్ట్రాలే కాదు, దేశంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాడని రామకృష్ణారెడ్డి అన్నారు. గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## మొక్కలు నాటిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి.



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 ( చైతన్య గళం)** 130 డివిజన్ శివాలయ నగర్ లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం కాలనీ సంక్షేమ సంఘము నాయకులు డివిజన్ సీనియర్ నాయకులతో కలిసి మొక్కలు నాటి ఇంటి ఇంటికి తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకొని వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కృష్ణ, మున్సిపల్ డాక్టర్ భార్గవ్, ,శానిటేషన్ జవాన్ శ్యామ్ ,ఎలక్ట్రికల్ ,UBD ,ఏంటా మాలజీ సిబ్బంది మరియు డివిజన్ మహిళా ప్రధాన కార్యదర్శి మంగ, సత్యవాణి, డివిజన్ యూత్ అధ్యక్షులు జహంగీర్ విజయ్, ప్రభాకర్, శివాగౌడ్ మరియు సీనియర్ నాయకులు,కాలనీ నాయకులు,బస్తీ నాయకులు,మహిళా నాయకురాలు, పాల్గొన్నారు.

# అన్నదాతల అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తున్న ఎమ్మెల్యే

**-గుడిపల్లి ప్రధాన కాలువను పరిశీలించి సమస్యలను గుర్తించిన ఎమ్మెల్యే**
**-పోలికెపహాడ్ గ్రామం అల్లిపూర్ నుంచి మోటార్ సైకిల్ పై కెనాల్ వెంట గుడిపల్లి ప్రధాన కాలువ గేట్ల వరకు పర్యటించారూ.**
**-సీజన్ మొదట్లోనే నీటి సమస్య రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**
**-గుడిపల్లి రిజర్వాయర్ వద్ద గేటును తెరిపించి దిగువకు అధిక నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే**



**వనపర్తి ఆగస్టు 6 (చైతన్య గళం):** అన్నదాతల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మంగళవారం కల్వకుర్తి ఎత్తిపోతల ప్రధాన కాలువపై పర్యటించి సమస్యలను గుర్తించారూ. సాగునీరు అందడం లేదని అన్నదాతల విజ్ఞప్తి మేరకు ఆయన కాలువపై ఉన్న రెగ్యులేటర్లను, పంటకాలను పరిశీలిస్తూ వాటిని బాగు చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గుడిపల్లి వద్ద ఉన్న ప్రధాన గేట్ల వద్దనే నీరు తక్కువగా విడుదలవుతుందని గుర్తించిన ఎమ్మెల్యే అధికారులను అక్కడికి పిలిపించి గేట్లను ఓపెన్ చేయించి దిగువకు అధిక నీటిని విడుదల చేయించారు. దాదాపు 1500 క్యూసెక్కుల నీటిని వదిలినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రధానంగా ఈ 15 రోజులనే అన్నదాతలు ఎక్కువగా వరి నాట్లు ఉంటాయని 15 రోజుల వరకు నీటిని విడుదల చేస్తూనే ఉండేటట్లు చూసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశించారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి

**-అణగారిన , బడుగుబలహీన వర్గాల గళం గద్దర్**
**తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 (చైతన్య గళం):** ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజానాట్యమండలి అధ్యక్షులు దొరవీ బాబు అధ్యక్షతన నిర్వహించిన గద్దర్ సంస్మరణ సభలో జిల్లా సమితి అధ్యక్షులు ప్రవీణ్ ,మండల సిపిఐ పార్టీ సహాయకార్యదర్శి కత్తుల దుర్గయ్య లు పాల్గొని వారు మాట్లాడుతూ గద్దర్ ఒక శక్తి ప్రజల పక్షాన నిలిచి తన జీవితం మొత్తం ప్రజా శ్రేయస్సుకై అర్పించిన గొప్ప వ్యక్తి అణగారిన ,బడుగు,బలహీన వర్గాల గొంతుక గద్దర్ అని వారి ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతిఒక్కరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేవలం వారి పేరు పెట్టుకున్నంతమాత్రాన ప్రతి ఒక్కరూ గద్దర్ కాలేరని వారి త్యాగం ముందు ఎవరైనా బలాదూర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జగద్గిరిగుట్ట శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి ,ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు దుదిగే రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్, ప్రజానాట్యమండలి మండల ఇంచార్జ్ పుజ్జిని హరినాథ్ రావు, సభ్యులు, అభిమానులు నర్సాగౌడ్,నాగేష్ చారి, శివారెడ్డి, మల్లారెడ్డి, షోరెడ్డి , శ్రీనివాసరెడ్డి, నరసింహ,నారాయణ గౌడ్, శంకర్, లక్ష్మణ్, నర్సయ్య, ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు

## హైడ్రా ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 (చైతన్య గళం)**
హైడ్రా కమిషనర్ A.V రంగనాథ్ ఆదేశాల మేరకు గాజుల రామారమ్,దేవేందర్ నగర్ లోని సర్వే నంబర్ 329,342 లో గల ప్రభుత్వ స్థలాలలో వెలిసిన అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు.

## జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు



**ఎల్బీనగర్ ఆగస్టు 6 (చైతన్య గళం):** ప్రత్యేక రాష్ట్రం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని నారోజు కుమార స్వామి అన్నారు. శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ మార్గదర్శి, విశ్వకర్మ ముద్దుబిడ్డ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 90వ జయంతి వేడుకల్లో భాగంగా మంగళవారం LB నగర్ లోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నారోజు కుమారస్వామి చారి మాట్లాడుతూ. తొలిదశ నుం చి మలి దశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన భావజాల వ్యాప్తి, దశాబ్దాలపాటు సాగిన ఉద్యమంలో వారు అందించిన పోరాటస్ఫూర్తిని కుమార స్వామి కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో జయశంకర్ సార్ ముఖ్య పాత్ర పోషించారని, అటువంటి మహానుభావుని విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై లేదా అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు అవాంఛ మురళీ చారి, రవి చారి, వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ స్వర్గీయ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలు



**మేడ్చల్ ఆగస్టు 6 (చైతన్య గళం):** తెలంగాణ నినాదాన్ని వినిపించిన పోరాటశీలి, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రొఫెసర్ స్వర్గీయ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రాధికా గుప్త IAS, రెవిన్యూ అధనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మరియు సిబ్బంది సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్రము కోసం పలు పుస్తకాలు రచించారని, అధ్యాపకుడిగా వారు చేసిన సేవలను, మార్గ నిర్దేశకత్వాన్ని కొనియాడుతూ ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకుని తమ యొక్క వృత్తి పట్ల చిత్త శుద్ధితో, నిబద్ధతతో వ్యవహరించాలని తెలియచేసినారు. వారు కలలు కన్న తెలంగాణ ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి మన వంతు కృషి చెయ్యాలని ఈ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జె.ఎల్.బి.హరిప్రియ, ఏ ఓ ఎల్. రామ్మోహన్ మరియు జిల్లా అధికారులు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**వెల్దండ ఆగస్టు 6 (చైతన్య గళం):** వెల్దండ మండలంలో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వెల్దండలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టికార్యక్రమానికి జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా ప్రజా పరిషత్ నాగర్కర్నూల్ శ్రీ దేవ సాయం సార్ మరియు మండల పరిషత్ ప్రత్యేక అధికారి శ్రీ కాజా నజీమ్ అలీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే సత్యపాల్ రెడ్డి మండల పంచాయతీ అధికారి లక్ష్మణ్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డి ఈ సి దేవేందర్ కార్యాలయం సిబ్బంది పాల్గొని నివాళులర్పించడం జరిగింది

## తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు ఉదయ్ కిరణ్

### అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**-పాడేమోసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాసయాదవ్**



**వనపర్తి ఆగస్టు 6 (చైతన్య గళం):** ఆకస్మికంగా మరణించిన తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు ఉదయ్ కిరణ్ చారీ అంతిమ యాత్రలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా విచక్షణ కోల్పోయి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల కుటుంబసభ్యులకు తీరని వేదన కలిగించిన వాళ్ళవుతారని ఇటువంటి తొందరపాటు నిర్ణయాలు యువత తీసుకోకుండా ఆత్మస్థైర్యంతో సమస్యలు ఎదురుకోవాలని అన్నారు. బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాసయాదవ్ ప్రత్యేకంగా వచ్చి ఉదయ్ కిరణ్ పాడేమోసి నివాళులు అర్పించారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, జె.యేసి మాజీ చైర్మన్ వేణు గోపాల్,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ప్రేమ్ నాథ్ రెడ్డి,సూర్యవంశపు. గిరి,హేమంత్ ముదిరాజ్,చిట్యాల.రాము గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 ( చైతన్య గళం )** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని మలిదశ తెలంగాణ ఉద్యమానికి చుక్కాని తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని గాజులరామాం డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి నగర్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత. రచ్చ చక్రధర్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు సింగారం మల్లేష్ జిల్లా ఓబీసీ మోర్చ కార్యదర్శి లకోజి మురళీకృష్ణ కాలనీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి యాదిరెడ్డి నాగభూషణం గోపాలకృష్ణ ధ్యాని కృష్ణారెడ్డి సత్యనారాయణ బాలాజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు ఎవరిది...?దారి తప్పుతున్న యువత..!







**కామారెడ్డి ఆగస్టు 6 (చైతన్య గళం):** టెన్త్ క్లాస్ దాటడం లేదు.. సిగరేట్లు, మద్యానికి బానిసవుతున్నారు.. గంజాయికి అలవాటు పడి నేటి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇన్ స్ట్రాలో తమ విచ్చలవిడితనంను ప్రదర్శిస్తున్నారు. మద్యం తాగుతూ, సిగరేట్లు తాగుతూ, మారణాయుధాలు ప్రదర్శిస్తూ,రీల్స్ చేయడం పారిపాటై పోయింది. చదువుకునే వయస్సులో చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలు నాశనం చేసుకుంటున్న నేటి యువత విషయంలో తమ పిల్లలపై పర్యవేక్షణ లోపం వహిస్తున్న తల్లిదండ్రులదా..? తప్పు, విద్యా బుద్ధులు నేర్పిస్తున్న గురువులదా..? లేక నడి రోడ్లపై బరితెగిస్తూ,ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని కంట్రోల్ చేయడంలో విఫలమవుతున్న పోలీస్ శాఖదా..? గల్లి గల్లిల్లో ప్రతి సందుల్లోకి ప్రవేశం చేసిన గంజాయి, డ్రగ్స్ నియంత్రణలో ప్రభుత్వానిదా..?ఏది ఏమైన నేటి భావి భారత పౌరులు దారితప్పుతున్నారు.. తల్లిదండ్రులు పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. పిల్లలకు డబ్బు విలువ తెలియనివ్వకుండ అడిగిదల్ల కొనివ్వడం, గారాబం చేయడం, చూసి చూడనట్లు విడిచిపెట్టడంతో భౌవిష్యత్ లో జీవితంలో దేనికి పనికిరాకుండా పోయి ఒక సంఘ విద్రోహశక్తిగానో లేక చేయరాని పనులు చేసి జైలు జీవితం అనుభవించడమో .. జరుగుతుంది.తల్లిదండ్రులారా తస్మాత్ జాగ్రత్త మీ పిల్లలపై ఒక కన్ను వేసిపెట్టండి.దారి తప్పకుండ చూసుకొండి దారి తప్పక ముందే జాగ్రత్త పడితే మంచిది జరగాల్సింది జరిగిపోయాక బాధపడితే లాభం లేదు పోలీసులు కూడా ఒక స్థాయి వరకే ఊరుకుంటారు అతి చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఇటువంటి వాటిపై కాస్తా సిరియస్ గా ఉంటే యువత భౌవిష్యత్ ను కాపాడిన వారవుతారు..,! తల్లిదండ్రులను ఠాణాలకు పిలిపించి కౌన్సిలింగ్ లు కూడా ఇవ్వాలి. మైనర్లు కూడా ఎక్కువగా ఇలా చేస్తున్నారు కాబట్టి మొదట కేసులు అనే పదం కాకుండా కౌన్సిలింగ్ తో భయం పెట్టి వినకపోతే కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని సూచన మాత్రమే